క్లుప్తంగా

నెట్టికంటుడి సన్నిధిలో ఎమ్మెల్యే వైవీఆర్ దంపతులు



ఎమ్మెల్యే వైవీఆర్ దంపతులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆయన సతీమణి శారదమ్మ శనివారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే వైవీఆర్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరున అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణ శివారులోని జడ్‌వీరారెడ్డి కాలనీ సమీపంలో శనివారం బైక్‌పై నుంచి పడి ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు.. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరికి చెందిన దామోదర్, రాజన్న బైక్‌పై పెద్దవడుగూరు బయలుదేరారు. మార్గం మధ్యలోని జడ్‌వీరారెడ్డి కాలనీ సమీపంలో బైక్‌పై నుంచి పడ్డారు. గాయపడిన వారిని స్థానికులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: బూదేడులో శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అర్చకులు ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు. హోమం అనంతరం ధ్వజస్తంభం ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పండి



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న మహిళలు

గుంతకల్లుటౌన్: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టి అక్కడ శాంతిని నెలకొల్పాలని క్రైస్తవ మహిళలు భాగ్యనగర్‌లోని ఎస్‌పీజీ(గంట) చర్చిలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్త్రీల మైత్రి, పాస్టరేట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థనల్లో కమిటీ ప్రతినిధులు పరదేశి జ్యోత్స్న, బండి రోజ్‌మేరీ, నోయెమా కుమారి, డొబోరా మాట్లాడుతూ మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు సభ్యసమాజం తిలదించుకునేలా ఉన్నాయన్నారు. ఘటనలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ స్టీఫెన్, మహిళలు పాల్గొన్నారు.

మద్యం విక్రేతల అరెస్టు

గుత్తి రూరల్: ఊబిచెర్ల గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సుంకన్న, సువర్ణ అనే ఇద్దరు విక్రేతలను శనివారం సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా వారి నుంచి 22 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్‌ఐ అలీ అహ్మద్ తెలిపారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. శనివారం కొట్టాలపల్లిలో మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో ముందుగా రికార్డులను పరిశీలించి సిబ్బంది, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరుగు దొడ్లు, వంట గదులను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించేందుకు రూ.కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తోందన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

- ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి



కాలాపురంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం కాలాపురం, జీ కొట్టాల గ్రామాల్లో సర్పంచ్ పెరమసాని చెన్నమ్మ, నాయకులు నారపరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం లభించింది. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. శ్మశానవాటికకు వెళ్లే దారిలో ఉన్న కాలువలో పూడికతీత చేపట్టాలని గ్రామస్తులు కోరారు. సమస్య పరిష్కరించాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్‌కు సూచించారు. జీ కొట్టాల గ్రామంలో వెన్నెముక బాధితురాలు కొనకొండ్ల లక్ష్మీదేవికి రూ.10వేలు ఆర్థికసాయం చేశారు.

రామరాజ్యం తలపిస్తోంది

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తున్న సీఎం జగన్ పాలన రామరాజ్యాన్ని తలపిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలు దగ్గరపడినప్పుడల్లా మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నిండాముంచే ఆల్‌ఫ్రీ చంద్రబాబు, ఆయన దత్త పుత్రుడు, జనసేన నేత పవన్‌కళ్యాణ్ సినీ డైలాగులను నమ్మేంత అమాయకులు ప్రజలు కాదన్నారు. సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధించిన ఘనత ఒక్క సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ జానకిరామిరెడ్డి, మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నక్కా సౌభాగ్య, ఓసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, రూరల్ బూత్ కన్వీనర్ ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, జోజోడే కుమార్, బీసీ సెల్ రూరల్ కన్వీనర్ ఓబుళాపురం ఓబులేసు, పార్వతీశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రమణ, వెంకటగుప్తా, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు నారాయణస్వామి, వై సూర్యనారాయణ, బయపరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, చుక్కలూరు రామచంద్రారెడ్డి, నక్కా ఓబులేసు, ఆదినారాయణ, రామిరెడ్డి, డీపీ మనోజ్‌కుమార్, జంబన్న, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఉప ఎన్నికలు ప్రశాంతం



యల్లనూరు: జంగంపల్లి పోలింగ్ కేంద్రం వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ , డీఎస్పీ వెంకటశివారెడ్డి



లచ్చానుపల్లి వార్డు సభ్యురాలిగా సుగుణమ్మకు ధ్రువపత్రాన్ని అందిస్తున్న అధికారులు



బూదేడు 9వ వార్డు మెంబర్‌గా గెలుపొందిన సుంకలమ్మ



యల్లనూరు: జంగంపల్లిలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



బొప్పేపల్లి 3వ వార్డు స్థానంలో గెలిచిన మంజుల లీలావతి



చెర్లోపల్లిలో గెలిచిన వైఎస్సార్‌సీపీ మద్దతుదారు పుల్లన్న

యల్లనూరు: జంగంపల్లి, బొప్పేపల్లిలో శనివారం భారీ బందోబస్తు నడుమ ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. జంగంపల్లిలో సర్పంచు స్థానానికి 576గాను 478 ఓట్లు, బొప్పేపల్లి మూడో వార్డు స్థానానికి 141ఓట్లకుగాను 113 ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనంద్ ప్రసాద్ తెలిపారు. జంగంపల్లి సర్పంచుగా లింగుట్ల కుళ్లాయప్ప నాయుడు 18 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బొప్పేపల్లి 3వ వార్డు సభ్యురాలిగా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు మంజుల లీలావతి 67 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల ప్రక్రియను సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, అనంతపురం రూరల్ డీయస్పీ వెంకటశివారెడ్డి, ఇటుకలపల్లి సీఐ నరేంద్రారెడ్డి, పుట్లూరు సీఐ వేణుగోపాల్, యల్లనూరు ఎస్‌ఐ రామకృష్ణ నేతృత్వంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరరాజు, తహసీల్దారు సుమతి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పుట్లూరు: చెర్లోపల్లి 1వ వార్డు మెంబర్ స్థానానికి శనివారం ఎన్నికలను నిర్వహించారు. ఏ నాగలక్ష్మి ఇండిపెండెంట్ అభ్యర్థి కె.రాజేశ్వరిపై 21 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 146 ఓట్లు ఉండగా 131 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు గెలుపొందిన అభ్యర్థి రాజేశ్వరీకి ధ్రువీకరణ పత్రం అందజేశారు.

వైఎస్సార్‌సీపీ మద్దతుదారు విజయం

పెద్దవడుగూరు: జి.వెంకటాంపల్లి 4వ వార్డు స్థానానికి ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 4వ వార్డు లో 112 ఓట్లు ఉండగా 108 ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కొదమల లక్ష్మీదేవికి 62 ఓట్లు రాగా వల్లెపు లక్ష్మికి 46 ఓట్లు వచ్చాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగేశ్వరశాస్త్రి తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని అడిషినల్ ఎస్పీ విజయబాస్కర్‌రెడ్డి, తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండ తాడపత్రి రూరల్ సీఐ లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

బూదేడు 9వార్డు సభ్యురాలిగా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు గెలుపు

గార్లదిన్నె: బూదేడు 9వ వార్డు ఉప ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. వార్డులో మొత్తం 197 ఓట్లు ఉండగా అందులో 147 ఓట్లు మాత్రమే పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటలక్ష్మి తెలిపారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన వడ్డె సుంకలమ్మ స్టూల్ గుర్తుకు 64ట్లు, టీడీపీ మద్దతుదారు నాగేంద్రకు 43 ఓట్లు, నాగన్నకు 40 ఓట్లు వచ్చాయి. వడ్డె సుంకలమ్మ 21 ఓట్లుతో గెలుపొందినట్లు అధికారులు డిక్లిరేషన్ ఫారం అంద జేశారు. సుంకలమ్మ గెలుపొందడంతో సంజీవపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు విజయం

యాడికి: యాడికి మేజర్ పంచాయతీ 19వ వార్డు సభ్యుడిగా మేకల శ్రీరాములు 73 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిలాన్‌బాషా, తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. యాడికి, రాయలచెరువు వార్డు సభ్యుల ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. యాడికి 19వ వార్డులో 985 మంది ఓటర్లకు గాను 781 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా మేకల శ్రీరాములు 73 ఓట్ల ఆధిక్యతతో టీడీపీ మద్దతుదారు శివకేశవపై గెలుపొందారు. రాయలచెరువు 12 వార్డులో 385 ఓట్లకు గాను 306 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. మేకల లక్ష్మీదేవి గెలుపొందారు. మేకల శ్రీరాములు తనను సభ్యుడిగా గెలిపించిన ప్రజలకు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్‌కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యాడికిలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు ఘన విజయం సాధించటంతో బొంబాయి రమేష్ నాయుడు , ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ తదతరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెద్దవడుగూరు: జి వెంకటంపల్లి 4 వ వార్డ్ మెంబర్‌గా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కొదమల లక్ష్మీదేవి విజయం సాధించడంతో మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయదుందుభి

గుత్తి రూరల్: మండలంలో శనివారం జరిగిన వార్డు సభ్యుల ఉప ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఇసురాళ్లపల్లిలో రెండో వార్డుకు వైఎస్సార్‌సీపీ మద్దతుదారు లక్ష్మీకాంతమ్మ, అబ్బేదొడ్డిలో రెండవ వార్డుకు వైఎస్సార్‌సీపీ మద్దతుదారు నిట్టూరు ఖాశీంపీరా, పెద్దొడ్డిలో ఇండిపెండెంట్ అభ్యర్థి హరికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లచ్చానుపల్లిలో ఏడో వార్డుకు జరిగిన ఎన్నికల్లో మొత్తం 146 ఓట్లు ఉండగా 125 ఓట్లు పోలయ్యాయి. అందులో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు సుగుణమ్మ టీడీపీ మద్దతుదారు ఆంజనేయులుపై 29 ఓట్ల మెజారిటీతో గెలిచింది. ధర్మాపురం 4వ వార్డులో అంజినయ్య గెలుపొందాడు. చెర్లోపల్లిలో నాలుగో వార్డులో 109 ఓట్లు ఉండగా 89 ఓట్లు పోలయ్యాయి. వైఎస్సార్‌సీపీ మద్దతుదారు బీ.పుల్లన్న టీడీపీ మద్దతుదారు వై.ఓబుళరెడ్డిపై 39 ఓట్లతో గెలుపొందాడు. గెలుపొందిన వార్డు సభ్యులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ వెంకట్రామిరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమరవీరులను స్మరించుకుందాం



మొక్కలు నాటి నీరు పోస్తున్న చైర్‌పర్సన్ భవాని, ఆర్‌డీఓ రవీంద్ర, కమిషనర్ తదితరులు

గుంతకల్లుటౌన్: దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని పిలుపునిచ్చారు. నా భూమి–నా దేశం కార్యక్రమంలో భాగంగా అమరవీరుల గౌరవార్థం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్, ఆర్‌డీఓ రవీంద్ర ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. మట్టిని చేతుల్లో పట్టుకుని భారతదేశ రక్షణకు పాటుపడతామని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు, జవాన్లను స్మరించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఆర్‌డీఓ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి సేకరించిన మట్టిని జిల్లా కేంద్రానికి పంపి అక్కడి నుంచి మన రాష్ట్రం తరపున ఢిల్లీలోని జాతీయ యుద్ధస్మారకం సమీపంలో నిర్మించనున్న అమృత్‌వాటికకు తరలిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మైమూన్, 2వ వార్డు కౌన్సిలర్ మెహరున్నీసా, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డీఈ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ హరికృష్ణ పాల్గొన్నారు.

ఓటరు వెరిఫికేషన్ వందశాతం ఆన్‌లైన్ చేయాలి

గుత్తి: ఓటరు వెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను నూరు శాతం ఆన్‌లైన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహశీల్దార్ మహబూబ్ బాషా బీఎల్‌ఓలను ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం 40 శాతం ఆన్‌లైన్ చేశారన్నారు. ఆఫ్‌లైన్ చేస్తే ప్రయోజనం లేదని, నూరు శాతం ఆన్‌లైన్ చేయాలన్నారు. ఓటరు వెరిఫికేషన్ వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బీఎల్‌ఓ సూపర్ వైజర్లు ఇమామ్ హుస్సేన్, రామాంజనేయులు, సుధాకర్, మురళీ ధర్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వత్థంలో టెంకాయల విక్రయ హక్కు వేలం

పెద్దపప్పూరు: అశ్వత్థ నారాయణస్వామి క్షేత్రంలో శనివారం టెంకాయల విక్రయం హక్కు కోసం బహిరంగ వేలం నిర్వహించారు. జూటూరు గ్రామానికి చెందిన నారాయణరెడ్డి రూ.4.50 లక్షలకు టెంకాయల విక్రయ హక్కును దక్కించుకున్నట్లు దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సుబ్రహ్మణ్యం, చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

- యల్లనూరు బ్రిడ్జిని ప్రారంభించిన ఎంపీ రంగయ్య, ఆలూరు సాంబశివారెడ్డి



చిత్రావతి నదిపై బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎంపీ రంగయ్య, ఆలూరు సాంబశివారెడ్డి



పెట్రోల్‌బంకును ప్రారంభిస్తున్న ఎంపీ రంగయ్య, ఆప్కాబ్ చైర్‌పర్సన్ ఝాన్సీ, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ప్రభుత్వ విద్య సలహాదారు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. యల్లనూరు చిత్రావతి నదిపై రూ.1.95 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని శనివారం వారు ప్రారంభించారు. బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. అడిగిన వెంటనే యల్లనూరు బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.95 కోట్లు మంజూరు చేసి ఈ ప్రాంతం పట్ల సీఎంకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. అనంతరం వారు చిలమకూరు గ్రామ సమీపంలో రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

స్థానిక సహకార సంఘం(సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్‌పీ పెట్రోల్ బంకును ఎంపీ రంగయ్య, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత ప్రారంభించారు. ఈ సందర్భంగా లిఖిత మాట్లాడుతూ జిల్లాలో 105 సొసైటీలు ఉండగా 9 పెట్రోల్‌బంకులు మంజూరయ్యాయన్నారు. యల్లనూరులో పెట్రోల్ బంకుకు త్వరితగతిన ఎన్‌ఓసీలు తెప్పించుకుని బంకు ప్రారంభించేలా కృషి చేసిన సొసైటీ సీఈఓ వీరనారప్ప, అధ్యక్షుడు కిరణ్‌ను అభినందించారు. ఈసందర్భంగా వారికి బ్యాంకు తరపున రూ.5 చొప్పున రివార్డును ఆప్కాబ్ చైర్‌పర్సన్ ఝాన్సీరాణి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజినేయులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జడ్పీటీసీ భోగాతి ప్రతాప్‌రెడ్డి, సర్పంచులు రామాంజులరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఓబులమ్మ, ఎంపీటీసీ తిమోతి, ఈఈ రాజశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదండరామాలయ ధర్మకర్తల మండలి ఏర్పాటు

గుంతకల్లుటౌన్: పట్టణ నడిబొడ్డున ఉన్న అతిపురాతన కోదండరామస్వామి ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ ధర్మకర్తలుగా కె.మురళీధర్, ఎం.లక్ష్మీకాంతమ్మ, బీటీ.లక్ష్మీదేవి, వై.శరణబసిరెడ్డి, పి.హారిక, ఎం.మల్లికార్జునయ్య, కె.లక్ష్మి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఆలయ అర్చకుడు ఏవీ.రాజేంద్రశర్మను నియమించారు. రెండేళ్ల పాటు వీరు ధర్మకర్తలుగా కొనసాగనున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణం, ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎన్నిక జరుగుతుందని సభ్యులు శనివారం తెలిపారు.

ఆటోడ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం



రమణమ్మకు నగదు అందిస్తున్న సర్పంచ్ లక్ష్మీదేవి, నాయకులు

పుట్లూరు: మండలంలోని ఎల్లుట్ల అంబేడ్కర్ కాలనీకి చెందిన మోహన్ అనే ఆటో డ్రైవర్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి మృతుడి భార్య రమణమ్మకు రూ.20 వేలు నగదును స్థానిక వైఎస్సార్ సీపీ చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్.శేఖర్, బాలరాజు, మండల కన్వీనర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

గుత్తి రూరల్: యంగన్నపల్లి గ్రామ శివారులో శనివారం బైక్‌పై నుంచి పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించే ధర్మాపురం గ్రామానికి చెందిన కృష్ణమూర్తి పని నిమిత్తం బైక్‌పై బేతాపల్లికి బయలుదేరాడు. యంగన్నపల్లి గ్రామ శివారులో వేగంగా వెళ్తున్న బైక్ అదుపు తప్పి కింద పడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృష్ణమూర్తిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలతో రోడ్డు ప్రమాదాల నివారణ



మాట్లాడుతున్న ఎంవీఐ శ్రీనివాసులు

తాడిపత్రి: నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎంవీఐ శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని విజయనగర్ కాలనీలోని పద్మవాణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనారులు హెల్మెట్, 4 చక్రాల వాహనం నడేపేటప్పుడు సీటు బెల్టు ధరించాలన్నారు. మైనర్లు వాహనాలను నడపరాదన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదన్నారు. మద్యం, గుట్కా మత్తులో వాహనం నడుపరాదన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయాల్లో రహదారి నిబంధనలను పాటించాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ నాగపీరయ్య, ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ వితరణ

గుంతకల్లు రూరల్: నెలగొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయానికి శనివారం ఉపాధ్యాయురాలు గీతారాణి రూ.20 వేల మైకుసెట్‌ను అందజేశారు. దాత గీతారాణి అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామస్తులు ఆమెను అభినందించారు.